31 లోపు ఆస్తి పన్ను చెల్లించండి

● డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా

బోరబండ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ నెల 31 వరకు ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకొని పన్ను చెల్లించాలని సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా అన్నారు. ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఇంటి పన్ను చెల్లించే వారికోసం యూసుఫ్‌గూడ జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయంలో ప్రతి శనివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించే పరిష్కార వేదికలో అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ నెల 31 వరకు పన్ను చెల్లించాలని ఆమె ప్రజలకు సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సర్కిల్-19 పరిధిలో ఐదు లక్షల రూపాయలకు పైగా ఇంటి పన్ను చెల్లించే వారు 67 మంది ఉన్నారన్నారు. మార్చి 31 తర్వాత ఆస్తి పన్ను చెల్లించే వారి నుంచి 2శాతం అదనపు చార్జీలు వసూలు చేయనున్నట్లు తెలిపారు.

ఆయుర్వేదిక్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉమాశ్రీనివాసరావు



ఉమాశ్రీనివాసరావు

ఎర్రగడ్డ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆయుర్వేదిక్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ ఉమాశ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం ఎర్రగడ్డలోని ఆయుర్వేద కళాశాలలో రాష్ట్రంలోని ఆయుర్వేద వైద్య విభాగాల్లో పని చేసే అధ్యాపక సిబ్బంది ఉమాశ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ ఉమా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆయుర్వేద వైద్య విభాగంలో పని చేస్తున్న అధ్యాపక సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు.



విజేతలకు బహుమతులు అందజేసిన కళ్లెం శ్రీనివాస్ రెడ్డి

విద్యార్థులను ఇష్టమైన రంగాల్లో ప్రోత్సహించాలి

ఎర్రగడ్డ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): తమకు ఇష్టమైన రంగాల్లో విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారని సంఘ సేవకులు, ట్రాన్స్‌కో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రగడ్డ జీటీఎస్ గ్రౌండ్స్‌లో వివిధ విభాగాల్లో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమకు ఇష్టమైన రంగంలోనే పిల్లలు ఎదగాలని కోరుకోవడం సహజమని, అయితే విద్యార్థుల ఇష్టాలు తెలుసుకొని వారిని ప్రోత్సహిస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కోచ్ అనిల్ తయ్యప్ప ఎంతోమంది క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ ఇస్తూ వారిని వివిధ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వజీర్, ఆనంద్ కుమార్, సలీం, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పంజాగుట్ట, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సోమాజిగూడలోని యశోద ఆస్పత్రి, మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ, క్లౌడ్ డెంటల్ ఆస్పత్రుల సహకారంతో మధురానగర్ కాలనీలోని సాగి రామకృష్ణంరాజు కమ్యూనిటీహాల్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. బీపీ, జీఆర్బీఎస్, ఈసీజీ, 2డి ఎకో, కంటి, దంత, చెవి, ముక్కు, గొంతు తదితర పరీక్షలు నిర్వహించారు. వివిధ విభాగాల వైద్యులు కె.ప్రమోద్ కుమార్, ఎం.శ్రీనివాస్ రెడ్డి, పి.సురేష్‌కుమార్, ఎస్.శారదా వాణి, సంపత్, తరుణ్ బీరం తదితరులు వైద్య సేవలందించారని మధురానగర్ సంక్షేమ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ప్రతాప్ రెడ్డి, కోడె సాంబశివ రావు వెల్లడించారు. సుమారు 250 మంది స్థానికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు మనోహర్ రావు, కోశాధికారి సుగుణ, సంయుక్త కార్యదర్శి హనుమంతరావు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



పంజాగుట్ట, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. శ్రీనగర్ కాలనీ ప్రధాన రహదారిలోని హెచ్‌పీ గ్యాస్ దుకాణం ఎదురుగా గుర్తుతెలియని వ్యక్తి పడిపోయి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా అతడు మృతిచెంది ఉన్నాడు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి వయస్సు 55 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉంటుందని, వివరాలు తెలిసిన వారు 8712661275 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ శోభన్‌కుమార్ కోరారు.

బస్సును ఢీకొట్టిన వ్యాన్.. ఒకరి పరిస్థితి విషమం



ప్రమాదంలో దెబ్బతిన్న వ్యాన్

అమీర్‌పేట, మార్చి 2(ఆంధ్రజ్యోతి): ట్రావెల్స్ బస్సును మినీ వ్యాన్ ఢీకొట్టిన ఘటన ఎస్ఆర్‌నగర్‌లో ఆదివారం జరిగింది. ఈ ఘటనలో వ్యాన్ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్ఆర్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం తెల్లవారుజామున ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన మినీ బస్సు యూటర్న్ తీసుకుంటుండగా ఎర్రగడ్డ వైపు నుంచి వస్తున్న మినీ వ్యాన్ ఢీకొట్టింది. దీంతో బస్సు బోల్తా పడింది. వ్యాన్ ముందు భాగం ధ్వంసం కావడంతో పాటు డ్రైవర్ ఫరీదా షా(24)కు తీవ్ర గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బస్సులో ప్రయాణికులు లేకపోవడం, తెల్లవారుజామున ట్రాఫిక్ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న ఎస్ఆర్‌నగర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని బస్సును, వ్యాన్‌ను అక్కడి నుంచి తొలగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆస్రత్రిలో చికిత్స పొందుతున్న వ్యాన్ డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.


10న గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే

కవాడిగూడ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 10న గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డేను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ కమిటీ నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం కవాడిగూడ డివిజన్ బీమామైదాన కమ్యూనిటీహాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చంద్రన్నప్రసాద్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా చైర్మన్ సుల్తాన్‌యాదగిరి, సెక్రటరీజనరల్ ప్రఫూల్‌రాంరెడ్డి, సెక్రటరీజనరల్ బత్తుల సోమయ్య, క్రిస్టోఫర్ తదితరులు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు మెనిఫెస్టోలో ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలం, ప్రతినెలా రూ.30 వేల గౌరవభృతి హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. నాటి మిలియన్ మార్చ్ స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వరాఉ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మహిళా అధ్యక్షురాలు కోతి మాధవి, కళాబృందం నాయకులు వేముల యాదగిరి, మోహన్ బైరాగి, చంద్రుడ, అంజలికు మారి, వెంకటలక్ష్మి, స్వరూపరాణి అరుణతో పాటు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలు ● ఆందోళన వ్యక్తం చేస్తోన్న ప్రజలు ● పట్టించుకోని అధికారులు

ఎర్రగడ్డ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప స్తంభాలకు మరమ్మతులు చేపట్టకపోవడం, వాటిని మార్చకపోవడంతో ప్రమాదకరంగా తయారయ్యాయి. స్తంభాలు ఎప్పుడు కూలిపోతాయోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఛత్రపతి శివాజీ నగర్, బంజారానగర్, బి.శంకర్ లాల్‌నగర్‌లలో తుప్పుపట్టిన విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని బస్తీలలో ఇళ్లను ఆనుకునే స్తంభాలను ఏర్పాటు చేయడం, చేతులకు అందేలా విద్యుత్ తీగలు ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. భవనాల మధ్య ఏర్పాటు చేసిన తీగలకు ప్లాసిక్ పైపులను అమర్చుకోవాల్సి వస్తోందంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాలను తొలగించాలని, తీగలు ఇళ్లకు దగ్గరగా లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



చేతికి అందే విధంగా ఇళ్ల పక్కనే ఉన్న విద్యుత్ తీగలు



కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం

ప్రమాదం పొంచి ఉంది



శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలతో ప్రమాదం పొంచి ఉంది. ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. భవనాల మధ్య విద్యుత్ తీగలు వేలాడుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

- జి.రాము, ఎర్రగడ్డ

సమస్యను పరిష్కరించాలి



తుప్పు పట్టిన స్తంభాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారుల్లో ఎలాంటి స్పందన లేదు. కనీసం మరమ్మతులు కూడా చేయడం లేదు. అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

- వెంకటరమణ, బి.శంకర్‌లాల్ నగర్

రెండు నెలల్లో కొత్త స్తంభాలను ఏర్పాటు చేస్తాం

శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల స్థానంలో రెండు నెలల్లో కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. సమస్యను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి కృషి చేస్తాం. ఈ మధ్యనే ఏఈగా చార్జ్ తీసుకున్నా. దశలవారీగా అన్ని సమస్యలను పరిష్కరిస్తాం.

- పి.శివకుమార్, ఏఈ, ఎర్రగడ్డ విభాగం

ప్రైవేట్ ఆస్పత్రులు సేవా దృక్పథంతో పనిచేయాలి

● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ఖైరతాబాద్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఉన్న వారు వైద్యులపై ఎంతో నమ్మకంతో ఆస్పత్రులకు వస్తారని, అలాంటి వారికి మనోధైర్యాన్నిస్తూ సేవా దృక్పథంతో వైద్యం చేయాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సూచించారు. లక్డీకాపూల్‌లో శ్రీకర ఆస్పత్రులకు చెందిన బ్రాంచ్‌ను గతంలో ఉన్న లోటస్ ఆస్పత్రి భవనంలో ఆదివారం ప్రారంభించారు. దీనిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించగా, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్లు విజయారెడ్డి, సర్ఫరాజ్ సిద్దిఖీ, ఆరిఫ్ రిజ్వాన్ హాజరై పలు విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మెడికల్ టూరిజం కోసం భారత ప్రభుత్వం సులువైన పద్ధతులు అవలంభించడంతోనే ఎంతో మంది విదేశీయులు మన వద్ద మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా దాదాపు 50 కోట్ల మందికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందజేస్తున్నట్లు తెలిపారు. లక్డీకాపూల్ శ్రీకర ఆస్పత్రిలో కార్డియాలజీ, క్రిటికల్ కేర్, ఆర్థోపెడిక్, నెఫ్రాలజీ, ఫిజియోతెరపీ, న్యూరో విభాగం, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని ఆస్పత్రి సీఎండీ అఖిల్ దాడి తెలిపారు. బ్రాంచ్ ఇన్‌చార్జి వైద్యులు డాక్టర్ భాను ప్రతాప్, సమీర్ హను మహర్షి పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హిమోఫిలియా బాధితులకు ఉచితంగా ఇంజెక్షన్లు

పంజాగుట్ట, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): హిమోఫిలియాతో బాధపడుతున్న విద్యార్థులకు హిమోఫిలియా సొసైటీ హైదరాబాద్ చాప్టర్ అండగా నిలిచింది. త్వరలో జరగబోయే పదవ తరగతి, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే హిమోఫిలియా బాధిత విద్యార్థులు 12 మందికి ఫ్యాక్టర్ ఇంజెక్షన్లను ఉచితంగా అందజేశారు. పంజాగుట్టలోని సొసైటీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒక్కో విద్యార్థికి 24 వేల రూపాయల విలువైన ఇంజెక్షన్‌ను అధ్యక్ష, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రావు, అబ్దుల్ రజాక్ అందజేశారు. పరీక్షలకు హాజయరయ్యే సమయంలో వ్యాధిగ్రస్తులకు శరీరంలో అంతర్గత రక్తస్రావం జరగకుండా ముందస్తుగా ఇంజెక్షను తీసుకోవాలని సూచించారు. హిమోఫిలియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో బాధిత విద్యార్థులకు ఉచితంగా మందులను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సంయుక్త కార్యదర్శి వంశీ, కోశాధికారి కుమార్, సుజాత తదితరులు పాల్గొన్నారు.



హిమోఫిలియా బాధిత విద్యార్థికి ఫ్యాక్టర్ ఇంజెక్షన్‌ను అందజేస్తున్న సొసైటీ ప్రతినిధులు

ఉత్సాహంగా ఎల్లో రిబ్బన్ రన్

● ఎండోమెట్రియోసిస్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ..

ఖైరతాబాద్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): మహిళల గర్భధారణను క్లిష్టతరం చేసే ఎండోమెట్రియోసిస్ వ్యాధిపట్ల అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ఎల్లో రిబ్బన్ రన్ ఉత్సాహంగా జరిగింది. ఆదివారం పీవీ నర్సింహారావు మార్గ్‌లోని జలవిహార్ నుంచి పీపుల్స్ ప్లాజా వరకు తిరిగి జలవిహార్ వరకు సాగిన ఈ రన్‌లో దాదాపు 1500 మందికి పైగా పాల్గొన్నారు. 10కె, 5కె, 3కె కేటగిరీలలో మహిళలకు, పురుషులకు వేర్వేరుగా జరిగిన ఈఎఫ్ఐ యెల్లో రిబ్బన్ రన్‌ను తెలంగాణ మహిళా భద్రత విభాగం డైరెక్టర్, సీఐడీ డీజీపీ శిఖాగోయల్ అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ జాయింట్ ఎండీ డాక్టర్ సంగీతారెడ్డి, ఎండోమెట్రియోసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు డాక్టర్ విమీ బింద్రాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శిఖాగోయల్ మాట్లాడుతూ.. మహిళల భద్రత, సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళలు తమను ప్రభావితం చేసే సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. అవసరమైనప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డాక్టర్ సంగీతారెడ్డి మాట్లాడుతూ.. ఎండోమెట్రియోసిస్ పరిజ్ఞానంపై సాధికారత కల్పించే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వామి కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ వ్యాధి పట్ల కళాశాలలు, కార్పొరేట్ సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నామని ఫౌండేషన్ నిర్వాహకురాలు విమీ బింద్రా తెలిపారు. మూడు విభాగాలలో విజేతలుగా నిలిచిన పురుషులు, మహిళలకు వేర్వేరుగా నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు.



రన్‌ను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

నేడు 'నేషనల్ మిల్లెట్ కిసాన్ మేళా-ఇండస్ట్రీ మీట్'

రాజేంద్రనగర్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): 2047 నాటికి వికసిత్ భారత్‌గా దేశం రూపుదిద్దుకోవాంటే అన్ని రంగాలు అభివృద్ధి చెందాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకనుగుణంగా ఈ నెల 3వ తేదీన నేషనల్ మిల్లెట్ కిసాన్ మేళా-ఇండస్ట్రీ మీట్ నిర్వహిస్తున్నట్లు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి తెలిపారు. ఐఐఎంఆర్ గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఆన్ మిల్లెట్స్ సహకారంతో రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో జాతీయ చిరుధాన్యాల కిసాన్ మేళ, ఇండస్ట్రీ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మేళాలో చిరుధాన్యాల ఉత్పత్తుల స్టాళ్లు, ఉత్పత్తిదారులు, కొనుగోలుదారుల సమావేశాలు, ప్యానెల్ డిస్కషన్స్ ఉంటాయన్నారు. మేళాలో వివిధ ప్రాంతాలనుంచి రెండు వేల మంది చిరుధాన్యాలు పండించే రైతులు హాజరవుతారన్నారు. మిల్లెట్ ఫార్మర్స్ ప్రొడ్యుసర్ ఆర్గనైజేషన్‌లు, మహిళ స్వయం సహాయక సంఘాలు, శాస్త్రవేత్తలు, పాలసీ మేకర్స్, వ్యవసాయ రంగ నిపుణులు, చిరుధాన్యాల రంగంలో పనిచేస్తున్న వారు పాల్గొంటారన్నారు. భవిష్యత్ తరాలకు పౌష్టికాహారంతో పాటు అనారోగ్య సమస్యలు లేని జీవితం కావాలంటే చిరుధాన్యాల ఆహార ఉత్పత్తులతోనే సాధ్యమని ఆమె తెలిపారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు చిరుధాన్యాల వైపు చూస్తున్నారన్నారు. చిరుధాన్యాల ఆహార పదార్థాలు వివిధ రకాల వ్యాధులను నయం చేస్తుందన్నారు. చిరుధాన్యాల ఉత్పత్తులతో అనేక రకాల ఆహార ఉత్పత్తులను తయారు చేసే ప్రక్రియ మొదలైందన్నారు.



రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ సెంటర్

జేఎన్‌టీ సాయి సతీమణికి ఎమ్మెల్యే పరామర్శ



అమీర్‌పేట, మార్చి 2(ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యుడు జేఎన్‌టీ సాయి దంపతులను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం మోడల్ కాలనీలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల సాయి సతీమణి వరలక్ష్మి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డితో కలిసి ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు మాణిక్ రావు, పార్థసారథి, రాములు అనంతరెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్, శేఖర్, జమీర్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ అందజేత



లబ్ధిదారుడుకి ఎల్‌ఓసీ అందజేస్తున్న కార్పొరేటర్

బోరబండ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధితో పేదల ఆరోగ్యానికి భరోసా ఉంటుందని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అన్నారు. జవహర్‌నగర్‌కు చెందిన సాయిప్రసన్నకు రూ.2.5 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీని ఆదివారం కార్పొరేటర్ తన కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సహర్ భోజనం చేస్తున్న కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్

రంజాన్ నెలంతా సహర్

బోరబండ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింలకు నెల రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం సహర్ ఉంటుందని కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. ఆదివారం బోరబండ సైట్-1 కమాన్ వద్ద సహర్ భోజనం వడ్డించిన కార్పొరేటర్ బాబా యువతతో కలిసి భోజనం చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్‌సింగ్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 11కేవీ ఎస్పీఆర్ హిల్స్, ది హిందూ ఫీడర్ల పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్, వెంకట్ ప్లాజా, ఒర్రా, కృష్ణా జువెల్లర్స్, పోచమ్మబస్తీ, పంజాగుట్ట ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు 11కేవీ రాజీవ్‌నగర్ ఫీడర్ పరిధిలోని కల్యాణ్ నగర్, రాజీవ్ నగర్, బీఎస్ పురి, జయంతి నగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు 11కేవీ ఎంసీహెచ్ మార్కెట్ ఫీడర్ పరిధిలోని వెంకట్ ప్లాజా, ఒర్రా, కృష్ణా జువెల్లర్స్, పోచమ్మబస్తీ, పంజాగుట్ట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.



సమావేశంలో మట్లాడుతున్న విశ్రాంత న్యాయమూర్తి రజని

తెలుగు భాషను కాపాడుకోవాలి

ఖైరతాబాద్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): తెలుగు భాషాభిమానులు మన భాషను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విశ్రాంత న్యాయమూర్తి రజని సూచించారు. యువ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, కిన్నెర ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు వెలుగు కార్యక్రమాల 5వ సమావేశం ఆదివారం లక్డీకాపూల్‌లోని ఐఎంసీ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐఎంసీ కళాశాల తెలుగు భాషా ప్రచార కార్యక్రమాలకు ఒక దేవాలయంగా ఉండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి విశ్వనాథం, సాహితీ వేత్త ఓలేటి పార్వతీశం, ఆచార్య ఫణీంద్ర, ఐఎంసీ ప్రిన్సిపాల్ కూర రఘువీర్, యువభారతి కార్యదర్శి వెంకటరావు, రవీంద్ర, అశ్విని కుమార్, ఈ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రన్‌లో పాల్గొన్న యువత, విద్యార్థులు

స్ట్రీట్ కాజ్ ఆధ్వర్యంలో 'వాక్ ఫర్ కాజ్'

ఖైరతాబాద్, మార్చి 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో ఫిట్‌నెస్ పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పన కోసం ఆదివారం జరిగిన వాక్ ఫర్ కాజ్ ఆకట్టుకుంది. విద్యార్థులతో ఏర్పడిన స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పీవీ నర్సింహారావు మార్గ్‌లో జరిగిన ఈ రన్‌లో 35 కళాశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొని పేద విద్యార్థుల చదువు, ఫిట్‌నెస్‌తో పాటు ఇతర సౌకర్యాల కోసం ఆర్థిక సాయం చేశారు. ఇది తమ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన 11వ రన్ ఫర్ కాజ్ అని, పేద విద్యార్థులకు ఎన్నో రకాలుగా సేవలందిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఫిట్‌నెస్ శిక్షకుడు దీపక్ మౌర్య జూంబా రన్‌ను ప్రారంభించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

పేట్‌బషీరాబాద్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ సురేందర్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం త్రిపుర సౌత్‌కు చెందిన ప్రశాంత త్రిపుర(23) బతుకుదెరువు కోసం వలస వచ్చి నగర శివారులో మేడ్చల్ జిల్లా, దేవరాంజల్ గ్రామంలో మల్లన్నకాలనీలో నివాసం ఉంటూ, ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం ప్రశాంత త్రిపురకు ఉదయం బాగా ఎక్కిళ్లు రావడంతో వాళ్ల అన్నయ్య నీళ్లను తాగించేందుకు ప్రయత్నించగా స్పందించకపోవడంతో కండ్లకొయలోని సీఎంఆర్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి పంపించారు. పరీక్షించిన గాంధీ వైద్యులు అప్పటికే మరణించినట్లు తెలిపారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

మౌలిక సదుపాయాలు కల్పించండి

● ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వినతి

అడ్డగుట్ట, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): అడ్డాలో కనీస సదుపాయాలు కల్పించాలని కంటోన్మెంట్ వార్డు 2లో రసూల్‌పురానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు వేడుకున్నారు. ఆదివారం తుకారాంగేట్‌లోని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నివాసానికి వెళ్లి ఆయన్ను కలిసి వినతి పత్రం సమర్పించారు. టాయిలెట్లు, మూత్రశాలలు, తాగునీటి కుళాయిలు లేవన్నారు. ముఖ్యంగా మహిళా కూలీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూలి పని కోసం ఉదయం ఏడు అడ్డాల వద్ద ఎర్రని ఎండలో వేచి ఉంటున్నామన్నారు. ఈ విషయమై స్పందించిన ఆయన వెంటనే సమస్యల్ని పరిష్కరిస్తానని హామీఇచ్చారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

తిరుమలగిరి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఆ మేరకు ఆదివారం తిరుమలగిరి ఇన్ఫంట్ జీసస్ కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. 30 ఏళ్ల క్రితం వేసిన పైపులైన్ తుప్పు పట్టి తాగునీరు కలుషితం అవుతుందన్నారు. వాంబే ఇళ్లపై శ్లాబు పగుళ్లు, వాటర్ ట్యాంక్ లీకేజీ, వీధి దీపాలు లేకపోవడం తదితర సమస్యలపై విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే కాలనీలో బస్తీ దవాఖానా, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మేరీ మాన్యూల్, మురళీ ముదిరాజ్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు భవాని, రాకేష్, చాముండేశ్వరి, జెన్నీఫర్, అశోక్, విజయ్, జాన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతలతో కాజల్ హిందుస్తానీ తదితరులు

సేవాతత్పరులకు అవార్డుల ప్రదానం

రాంగోపాల్‌పేట్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): విభిన్న రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులు అవార్డులు అందుకున్నారు. ఆదివారం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రాష్ట్రపతి రోడ్డులోని గుజరాతి హైస్కూల్‌లో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గో సేవ, సనాతన సేవ, ఆరోగ్య సేవ ఇతర రంగాల్లో సేవలందించిన పలువురికి ప్రముఖ సామాజిక కార్యకర్త కాజల్ హిందుస్తానీ, ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్ చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో పరమేశ్వరి శర్మ, కుమార్ యాదవ్, అడ్వకేట్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

31 లోపు ఆస్తి పన్ను చెల్లించండి

● డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా

బోరబండ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ నెల 31 వరకు ఉన్న అవకాశాన్ని వినియోగించుకోవాలని సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా ఆదివారం అన్నారు. ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఇంటి పన్ను చెల్లించే వారికోసం యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయంలో ప్రతీ శనివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించే పరిష్కార వేదికలో అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ నెల 31 వరకు పన్ను చెల్లించాలని ప్రజలకు సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సర్కిల్-19 పరిధిలో ఐదు లక్షల రూపాయలకు పైగా ఇంటి పన్ను చెల్లించే వారు 67 మంది ఉన్నారన్నారు. 31 తర్వాత ఆస్తి పన్ను చెల్లించే వారి నుంచి 2శాతం అదనపు చార్జీలు వసూలు చేయనున్నట్లు తెలిపారు.

ఆయుర్వేదిక్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉమా శ్రీనివాసరావు నియామకం

ఎర్రగడ్డ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆయుర్వేదిక్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ ఉమా శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం ఎర్రగడ్డలోని ఆయుర్వేద కళాశాలలో రాష్ట్రంలోని ఆయుర్వేద వైద్య విభాగాల్లో పని చేసే అధ్యాపక సిబ్బంది.. ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ ఉమా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆయుర్వేద వైద్య విభాగంలో పని చేస్తున్న అధ్యాపక సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం, మౌలిక సదుపాయాల కోసం నిరంతరం తన వంతెగా కృషి చేస్తానన్నారు.



విజేతలతో కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తదితరులు

విద్యార్థుల ఇష్టాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

ఎర్రగడ్డ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): తమకు ఇష్టమైన రంగాల్లో విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారని సంఘ సేవకులు, ట్రాన్స్‌కో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రగడ్డ జీటీఎస్ గ్రౌండ్స్‌లో వివిధ విభాగాల్లో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమకు ఇష్టమైన రంగంలోనే పిల్లలు ఎదగాలని కోరుకోవడం సహజమని, అయితే విద్యార్థుల ఇష్టాలు తెలుసుకొని వారిని ప్రోత్సహిస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కోచ్ అనిల్ తయ్యప్ప ఎంతోమంది క్రీడాకారులకు ఉచితంగా శిక్షణ ఇస్తూ వారిని వివిధ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

పంజాగుట్ట, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. శ్రీనగర్ కాలనీ ప్రధాన రహదారిలోని హెచ్‌పీ గ్యాస్ దుకాణం ఎదురుగా గుర్తుతెలియని వ్యక్తి పడిపోయి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే అతడు మృతిచెందాడు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి వయస్సు 55 నుంచి 60 సంవత్సరాల మధ్య ఉంటుందని, వివరాలు తెలిసిన వారు 87126-61275 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ శోభన్‌కుమార్ సూచించారు.

ప్లాజా చౌరస్తా ట్రాఫిక్‌మయం

ప్లాజా చౌరస్తా ట్రాఫిక్‌కు కేరాఫ్‌గా నిలుస్తోంది. రెండు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్ ద్వారా వాహనాల రాకపోకలు సాగిస్తాయి. వాటి తాకిడి అధికంగా పెరగడంతో ఉదయం, సాయంత్రం కచ్చితంగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈప్రాంతంలో నిత్యం ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరించాల్సిన సిబ్బంది చోద్యం చూస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. పాదచారుల కోసం ఫుట్ బ్రిడ్జి నిర్మించాలనే వాదన కూడా వినిపిస్తోంది.



ప్యాట్నీ ఫ్లై ఓవర్ దిగుతున్న వాహనాలు

● కీలకంగా ఉన్న సర్దార్ పటేల్ రోడ్డు
● నిత్యం వేలాది వాహనాల ప్రయాణం
● రోజూ ట్రాఫిక్ జామ్
● ఇబ్బందుల్లో వాహన చోదకులు
● చోద్యం చూస్తున్న అధికారులు

రాంగోపాల్‌పేట్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ప్యాట్నీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ప్యారడైజ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రాంతాలను ప్లాజా చౌరస్తాగా పిలుస్తారు. ఈ ప్రాంతంలోనే సికింద్రాబాద్- హైటెక్ సిటీని కలిపే సర్దార్ పటేల్ రోడ్డు ఉంది. ఇటు అల్వాల్, నేరేడ్‌మెట్ ఈసీఐఎల్... అటు మల్కాజిగిరి, తార్నాక, ఉప్పల్, సీతాఫల్ మండి, వారాసిగూడాకు చెందిన ప్రజలు హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్‌లకు వెళ్లాలంటే ఈ దారే ప్రధానమైనది. అంతా ప్రాధాన్యం ఉన్న ఈ దారి నిత్యం ట్రాఫిక్ చక్రవ్యూహంలో చిక్కుకుంటుంది.

సమస్య ఇదే..

● ప్యాట్నీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి వచ్చే వాహనాలు, ప్యారడైజ్ లేదా బేగంపేట వైపు వెళ్తుంటాయి. పార్క్‌లేన్ చౌరస్తా నుంచి ప్యారడైజ్ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుంచే వచ్చే వాహనాలు.. ప్యాట్నీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి వచ్చే వెహికిల్స్‌కు అడ్డుగా వస్తున్నాయి. దీంతో రోజూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది.

● ప్యాట్నీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగే వాహనాలకు అండర్ పాస్ నుంచి వచ్చే వాహనాలు ఒకదానికొకటి అడ్డొస్తున్నాయి. కాగా నిత్యం ప్రమాదాలు సంభవిస్తుంటాయి. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి రాత్రి 11 గంటల వరకు డైలీ ఇక్కడ ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. ఇక్కడ ట్రాఫిక్ పోలీసులు అధిక శాతం చలానాల కోసం ఫొటోలు తీసే విషయమై పెట్టే శ్రద్ధ ట్రాఫిక్‌ను నియంత్రించడంపై పలువురు విమర్శిస్తున్నారు. ఎవరైనా వీఐపీ లేదా ఉన్నతాదికారులు వస్తే తప్ప క్రమబద్ధీకరించరనే అపవాదు ఉంది. దీంతో ప్యాట్నీ స్విమ్మింగ్ పూల్ వైపు నుంచి, పార్క్‌లేన్ వైపు నుంచి వచ్చే ద్విచక్రవాహనదారులు చలానాలు తప్పించుకునేందుకు ఇష్టారీతిన వాహనాలను నడుపుతూ తాము ప్రమాదంలో పడుతున్నారు. ఇతరులను కూడా ప్రమాదాల బారిన పడేస్తున్నారు.



వాహనాలు వేగంగా వస్తాయి



బోయినపల్లి వైపు నుంచి బస్సుల్లో వచ్చే ప్రయాణికులు ఇక్కడ బస్సులు దిగి పార్క్‌లేన్, సీటీసీ, రాణిగంజ్, బట్టల బజార్ తదితర ప్రాంతాల్లో పని చేయడానికి ప్లాజా చౌరస్తా క్రాస్ చేస్తుంటారు. ఇక్కడ రోడ్డు చాలా వెడల్పుగా ఉంది. ఇరువైపుల ఫ్లైఓవర్ బ్రిడ్జీలు వల్ల వాహనాలు వేగంగా వస్తుంటాయి. ఈ క్రమంలో రోడ్డు దాటాలంటే పాదచారులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని రోడ్డు దాటాల్సిన పరిస్థితి. రోజూ ఉద్యోగ నిమిత్తం వేలాది మంది సురక్షితంగా రోడ్డు దాటాలంటే ఇక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి తప్పనిసరి. ఇప్పటికైనా అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాలి.

భాస్కర్, హస్మత్‌పేట్ వాసి

ఇచ్చిన హామీని నెరవేర్చాం

● బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి
● కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల ప్రారంభం



కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మహేశ్వర్‌రెడ్డి

బోయిన్‌పల్లి, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 1వ వార్డు బోయిన్‌పల్లి ప్రజలకు బోర్డు ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చినట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బోయిన్‌పల్లి పెద్దతోకట్ట చింతల్ బస్తీలో 50 లక్షల రూపాయలతో చేపడుతున్న నూతనంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను స్థానికులతో కలిసి ఆయన ప్రారంభించారు. గత కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో స్థానిక ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఈ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్మాణ పనుల కోసం గతంలో ఎంపీగా మల్లారెడ్డి, ఎమ్మెల్యేగా సాయన్నలు ఉన్న సమయంలో దీని కోసం నిధులు కేటాయించారన్నారు. అయితే నిర్మాణ పనులకు నిధులు సరిపోలేదన్నారు. అయితే ఇచ్చిన హామీ నేపథ్యంలో తన సొంత నిధులు సుమారు 10 లక్షలకు పైగా వెచ్చించి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. రానున్న అంబేడ్కర్ జయంతి లోపు పనులు పూర్తి అవుతాయన్నారు. ఆరోజు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అత్యాధునిక హంగులతో ఈ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అనంతరం బస్తీవాసులు ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో నర్సింహ, బలరాం, బాబూరావు, కృష్ణ, మోహనరావు, మధు, ప్రకాష్, దేవానంద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మనోధైర్యాన్ని ఇవ్వాలి

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కిషన్‌రెడ్డి తదితరులు

ఖైరతాబాద్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఉన్న వారు వైద్యులపై ఎంతో నమ్మకంతో ఆస్పత్రులకు వస్తారని, వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సూచించారు. లక్డీకాపూల్‌లో శ్రీకర ఆస్పత్రులకు చెందిన బ్రాంచ్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్లు విజయారెడ్డి, సర్ఫరాజ్ సిద్దిఖీ, ఆరిఫ్ రిజ్వాన్ సైతం హాజరై పలు విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మెడికల్ టూరిజం కోసం భారత ప్రభుత్వం సులువైన పద్ధతులు అవలంబించడంతోనే ఎంతో మంది విదేశీయులు మన వద్ద మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా దాదాపు 50 కోట్ల మందికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందజేస్తున్నట్లు తెలిపారు. లక్డీకాపూల్ శ్రీకర ఆస్పత్రిలో కార్డియాలజీ, క్రిటికల్ కేర్, ఆర్థోపెడిక్, నెఫ్రాలజీ, ఫిజియోథెరపీ, న్యూరో విభాగం, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని ఆస్పత్రి సీఎండీ అఖిల్ తెలిపారు. బ్రాంచ్ ఇన్‌చార్జి వైద్యులు డాక్టర్ భాను ప్రతాప్, సమీర్ హను మహర్షి తదితరులు పాల్గొన్నారు.

యూటర్న్ తీసుకుంటుండగా ప్రమాదం

● బస్సును ఢీకొట్టిన వ్యాన్
● ఒకరి పరిస్థితి విషమం



ప్రమాదస్థలంలో దెబ్బతిన్న వ్యాన్

అమీర్‌పేట, మార్చి 2(ఆంధ్రజ్యోతి): ట్రావెల్స్ బస్సును మినీ వ్యాన్ ఢీకొట్టగా ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఎస్ఆర్‌నగర్‌లో ఆదివారం జరిగింది. ఎస్ఆర్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం తెల్లవారుజాము ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన మినీ బస్సు యూటర్న్ తీసుకుంటుండగా ఎర్రగడ్డ వైపు నుంచి వస్తున్న మినీ వ్యాన్ ఢీకొట్టింది. దీంతో బస్సు బోల్తా పడింది. వ్యాన్ ముందు భాగం ధ్వంసం కావడంతో పాటు డ్రైవర్ ఫరీదా షా(24)కు తీవ్ర గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్‌కు సైతం స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్ఆర్‌నగర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని బస్సును, వ్యాన్‌ను అక్కడి నుంచి తొలగించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యాన్ డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

పంజాగుట్ట, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో మధురానగర్ కాలనీలోని సాగి రామకృష్ణంరాజు కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఈ వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో పలు రకాల పరీక్షలు నిర్వహించారు. వివిధ విభాగాల వైద్యులు కె.ప్రమోద్ కుమార్, ఎం.శ్రీనివాస్ రెడ్డి, పి.సురేష్‌కుమార్, ఎన్. శారదావాణి, సంపత్, తరుణ్ బీరం సేవలందించారు.

● ఉత్సాహభరితంగా వాక్‌థాన్



వాక్‌థాన్‌లో జీఎస్ఐ సిబ్బంది, విద్యార్థులు

రాంగోపాల్‌పేట్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి) : భూవైజ్ఞానిక సర్వే సంస్థ (జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) 175వ సంవత్సరంలో అడుగుపెడ్తున్న సందర్భంగా ఆదివారం వాక్‌థాన్ నిర్వహించారు. సంజీవయ్య పార్క్ నుంచి నెక్లెస్ రోడ్డు మీదుగా స్ఫూర్తి స్థల్ వరకు సాగింది. తిరిగి ప్రారంభ స్థలానికి చేరుకొని ముగిసింది. తొలుత 175 త్రివర్ణ బెలూన్‌లు ఎగరేశారు. కార్యక్రమంలో జీఎస్ఐ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది, వివిధ సంస్థల విద్యార్థులు, విద్యావేత్తలు, జియోసైంటిస్టులు మొత్తం దాదాపు వెయ్యి మంది వరకు పాల్గొన్నారు. ముందుగా దక్షిణ భారత దేశంలో 175 సంవత్సరాలలో జీఎస్ఐ దక్షిణ కార్యాలయం నిర్వహించిన పనుల మీద రాసిన పుస్తకాన్ని అదనపు డైరెక్టర్ జనరల్ ఎస్‌డీ పాట్నాజే, జీఎస్ఐ దక్షిణ క్షేత్ర హెడ్, ఇతర జీఎస్ఐ సీనియర్ అధికారుల సమక్షంలో ఆవిష్కరణ జరిగింది. వివిధ ఖనిజాలు, శిలాజాల నమూనాలను స్టాల్స్‌లో ప్రదర్శించారు.

హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీకాంత్‌రెడ్డి



పద్మారావునగర్, మార్చి2 (ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా సికింద్రాబాద్, న్యూబోయగుడాకు చెందిన ముదిగంటి శ్రీకాంత్‌రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు కమిషన్ జాతీయ అధ్యక్షుడు ఎండీ.ముజాయిద్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా మానవ హక్కుల పరిరక్షణకు అనేక కార్యక్రమాలను చేపట్టానన్నారు. ప్రస్తుతం హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హైదరాబాద్ నగర అధ్యక్షడిగా, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నానని తెలిపారు. భవిష్యత్‌లో మానవ హక్కుల పరిరక్షణ కోసం అమలులో ఉన్న అన్ని చట్టాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ, చైతన్యపరచే కార్యక్రమాలను చేపట్టబోతున్నట్లు తెలిపారు.

కౌన్సిల్ సభ్యుడి సతీమణికి ఎమ్మెల్యే పరామర్శ



అమీర్‌పేట, మార్చి 2(ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యుడు జేఎన్‌టీ సాయి దంపతులను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం మోడల్ కాలనీలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల సాయి సతీమణి వరలక్ష్మి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే తలసాని ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు మాణిక్ రావు, పార్థసారధి, రాములు అనంత రెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్, శేఖర్, జమీర్ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్



బోరబండ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) తో పేదల ఆరోగ్యానికి భరోసా ఉంటుందని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అన్నారు. జవహర్‌నగర్‌కు చెందిన సాయిప్రసన్నకు రూ2.50 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని ఆదివారం కార్పొరేటర్ తన కార్యాలయంలో అందజేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సహర్ భోజనం చేస్తున్న కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్

రంజాన్ మాసం అంతా సహర్

బోరబండ, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింలకు నెల రోజుల పాటు రోజూ ఉదయం సహర్ భోజనం ఉంటుందని కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. ఆదివారం బోరబండ సైట్-1 కమాన్ వద్ద సహర్ భోజనం వడ్డించిన కార్పొరేటర్ బాబా యువతతో కలిసి భోజనం చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



పంజాగుట్ట, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్‌సింగ్ తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 11కేవీ ఎస్పీఆర్ హిల్స్, ది హిందూ ఫీడర్ల పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్, వెంకట్ ప్లాజా, ఒర్రా, కృష్ణా జువెల్లర్స్, పోచమ్మబస్తీ, పంజాగుట్ట ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు, 11కేవీ రాజీవ్‌నగర్ ఫీడర్ పరిధిలోని కల్యాణ్ నగర్, రాజీవ్ నగర్, బీఎస్ పురి, జయంతి నగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు, 11కేవీ ఎంసీహెచ్ మార్కెట్ ఫీడర్ పరిధిలోని వెంకట్ ప్లాజా, ఒర్రా, కృష్ణా జువెల్లర్స్, పోచమ్మబస్తీ, పంజాగుట్ట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.